నేడు ఉద్యమ నేత సంస్మరణ సభ

కాచిగూడ,డిసెంబర్ 3: 1969 తెలంగాణ విద్యార్థి జేఏసీ కన్వీనర్, హిందూ శ్మశానవాటిక ప్రబంధక సమితి అధ్యక్షుడు, తెలంగాణ అరేకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు(79)సంస్మరణ సభ నేడు ఉదయం 10 గంటలకు కాచిగూడ హర్రస్‌పెంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత

సెంట్రల్ పీస్ కమిటీ సభ్యులతో ఏసీపీ జైపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, శరత్‌శ్యామ్ తదితరులు

కాచిగూడ, డిసెంబర్ 3: దొంగతనాలకు పాల్పడకుండా సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ ఎన్. శరత్‌శ్యామ్ అన్నారు. పీస్ కమిటీ ఆధ్వర్యంలో ఈస్ట్ జోన్‌లోని పలు పీఎస్‌ల ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేవాలయాలు, మసీద్‌లు,అపార్ట్‌మెంట్, బస్తీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వి.జైపాల్‌రెడ్డి, సయ్యద్ ఫరీదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మెహిదీపట్నం, డిసెంబర్ 3 : ప్రజల కోసం ఈ నెల 14 తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ మండలం డీసీపీ ఎస్.ఎం. విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ స్పెషల్ సెల్ సభ్యులు పి.రామారావు పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్‌ను కలిసి 14 తేదీన నిర్వహించనున్న లోక్‌అదాలత్ గురించి వివరించారు. దీనికి స్పందించిన డీసీపీ లోక్‌అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు లోకేశ్వరి

పోటీల్లో బహుమతులను అందుకుంటున్న విద్యార్థినులు

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 3:సెపక్ తక్రా రాష్ట్ర స్థాయి పోటీలలో విజయనగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్ 14 బాల బాలికల సెపక్‌తక్రా రాష్ట్ర స్థాయి పోటీలలో హైదరాబాద్ జిల్లా టీం పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచింది. కాగా పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న లోకేశ్వరి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల హెడ్‌మాస్టర్ సులేమాన్, ఫిజికల్ డైరెక్టర్ మధు, హరికృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

ముందస్తు ప్రణాళికతో ముంపు సమస్యకు మోక్షం

అంబర్‌పేట ప్రధాన రహదారిలో వరదనీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేటలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, డిసెంబర్ 3 : గతంలో నియోజకవర్గ పరిధిలోని పలు ముంపు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో నాలాల పూడిక తీతతో పాటు వరద నీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేయడంతో ఎన్నడూ లేని విధంగా వర్ష పాతం నమోదైనా ముంపు సమస్యలు తలెత్తలేదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట ప్రధాన రహదారి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద రూ.50 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న వరద నీటి పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భారీ వర్షాల కురిసినా ఎక్కడా వరద నీరు నిలిచి పోకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీగంధ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ దుర్గ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, నాయకులు లవంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

శారీరకంగా, మానసికంగా వైకల్యం ఉన్నా ఆత్మస్థైర్యంతో కొందరు దివ్యాంగులు ముందుకు సాగుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో రాణించడం అభినందనీయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల సంక్షేమ దినం సందర్భంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సాధికారత కార్యక్రమానికి కార్పొరేటర్లు విజయ్ కుమార్‌గౌడ్, వై.అమృత, ఉమా రమేశ్‌యాదవ్, మహాలక్ష్మితో పాటు డీఎంసీ మారుతీదివాకర్, యూసీడీ విభాగం అధికారి రజిత తదితరులతో కలసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై.. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం ప్రతినిధులు మంద భిక్షపతి యాదవ్, కె.జ్యోతి. సరిత, అశోక్‌కుమార్, ఉమారాణి, గీత, బాబూరావు, నర్సింగ్‌రావు, శివాని, వరప్రసాద్, సత్యనారాయణ, మహబూబ్‌అలీ, ఫాతిమా, పద్మ, కిష్టయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.

శ్రీకాంత్‌చారి వర్ధంతి వేడుకలు

శ్రీకాంత్‌చారికి నివాళులర్పిస్తున్న భాస్కరాచారి, వినోద్‌చారి, అంజయ్యచారి తదితరులు

కాచిగూడ/గోల్నాక, డిసెంబర్ 3: అంబర్‌పేట విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంత్‌చారి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి అంబర్‌పేట విశ్వకర్మ సంఘం చైర్మన్, అధ్యక్షుడు నాగారం భాస్కరాచారి, గొట్టాల వినోద్‌చారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేణుగోపాలచారి, కృష్ణమూర్తి, శ్రీహరిచారి, అంజయ్యచారి, సంపత్‌చారి, పాల్గొన్నారు.

– గోల్నాక: అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్‌లో తెలంగాణ అమర వీరుడు శ్రీకాంత్‌చారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబర్‌పేట నియోజకవర్గం శ్రీవిశ్వబ్రాహ్మణ సమైక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అరుణాజీ జైన్‌కుమార్‌చారి, సంఘం అధ్యక్షుడు వెన్నోజు కృష్ణాచారి తదితరులు హాజరై శ్రీకాంత్‌చారి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సంఘం ప్రతినిధులు సింగోజి నరేంద్రచారి, కంది పెంటాచారి, సంజీవచారి, చెన్నోజు రామాచారి, కొక్కండ స్వామిచారి, గన్నోజు కృష్ణాచారి, బ్రహ్మాజీ లక్ష్మణ్ చారి, బాలచంద్రంచారి, బాలకృష్ణచారి పాల్గొన్నారు.

బ్రహ్మచారి చిత్రపటానికి నివాళులు

అంబర్‌పేట, డిసెంబర్ 3: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పడకంటి బ్రహ్మచారి చిత్రపటానికి సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ప్రతినిధులు మంగళవారం అంబర్‌పేట మారుతీనగర్‌లో నివాళులర్పించారు. సమితి ప్రధాన కార్యదర్శి, చైర్మన్ పుట్టి యాదగిరి ముదిరాజ్ ప్రెసిడెంట్ టి.యామన్‌సింగ్, కోశాధికారి కాశి బుగ్గ బాబన్న, అంబర్‌పేట అధ్యక్షుడు విజయ్‌కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీడొప్ప అంజయ్య, అంబర్‌పేట ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్ తదితరులు బ్రహ్మచారి మృతి అంబర్‌పేటకు తీరని లోటు అని తెలిపారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మమతా సంతోష్‌గుప్తా

అబిడ్స్, డిసెంబర్ 3: మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డించే సమయంలో అధికారులు, ఉపాధ్యాయులు పరిశీలించి రుచి చూసిన తరువాత విద్యార్థులకు పంపిణీ చేయాలని గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్‌గుప్తా ఉపాధ్యాయులను కోరారు. సుల్తాన్‌బజార్ క్లాక్ టవర్ ప్రభుత్వ హై స్కూల్‌ను ఆమె సందర్శించి మధ్యాహ్న భోజనం పంపిణీని పరిశీలించి నాణ్యతతో కూడిన భోజనాన్ని వడ్డిస్తున్నారా లేదా అని ఆమె పర్యవేక్షించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలకమైంది

కాచిగూడ, డిసెంబర్ 3: విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య కీలకమైందని, అందుకు తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతి రోజూ కళాశాలకు తప్పకుండా పంపించాలని హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి. ఓడ్డెన్న అన్నారు. మంగళవారం కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఓడ్డెన్న హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిరంజీవి, వి.ప్రసాద్‌రావు, డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, శ్రీనివాస్‌రావు, గీతాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌బిల్డింగ్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

బాగ్‌అంబర్‌పేట డివిజన్ రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో తీవ్రంగా మారిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబుకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బి.వెంకటరెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం ఇన్‌స్పెక్టర్‌తో కలిసి రెడ్‌బిల్డింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రతి మంగళవారం ఇక్కడ సంత జరుగుతుంది. ఈ సందర్భంగా కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. దాన్ని ఏ విధంగా పరిష్కరించాలనే దానిపై కూడా చర్చించారు. *– అంబర్‌పేట, డిసెంబర్ 3*

ఆర్ఎంఎస్‌లను మూసివేసే చర్యలు ఉపసంహరించుకోవాలి

నిరాహార దీక్షలో పాల్గొన్న పోస్టల్ శాఖ ఉద్యోగులు

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 3: పోస్టల్ శాఖలో ఉన్నతాధికారులు తీసుకుంటున్న చర్యలతో రాబోయే రోజుల్లో తపాల శాఖ ప్రశ్నార్థకంగా మారనుందని పోస్టల్ శాఖ ఆల్‌ఇండియా నాయకులు ముక్తార్ అహ్మద్, పీజేఏసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్ ముక్త కంఠంతో ఖండించారు. ఈ మేరకు మంగళవారం అబిడ్స్ జనరల్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా అఖిల భారత ఆర్ఎంఎస్, ఎంఎంఎస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఒక్క రోజు నిరాహార దీక్షను భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్టర్, స్పీడ్ పోస్ట్ విలీన ప్రతిపాదనలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్, మంచిర్యాల సార్టింగ్ కార్యాలయాల్లో ఐసీహెచ్, పీహెచ్‌లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్‌టీఎన్‌లకు బదులుగా మెయిల్ మోటార్ సర్వీస్‌లను ప్రారంభించాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సర్కిల్ సెక్రటరీ ముతేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో రాంచరణ్‌కు గోల్డ్ మెడల్

ఓపెన్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన రాంచరణ్‌ను అభినందిస్తున్న హెచ్ఎం రవికుమార్

అబిడ్స్, డిసెంబర్ 3 : తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోలీలలో న్యూ జెన్ స్కూల్ విద్యార్థి సత్తాచాటాడు. తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో లాలాగూడలో తెలంగాణ రాష్ట్ర స్థాయి 2024 ఓపెన్ బాక్సింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో న్యూజెన్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎం. రాంచరణ్ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్ విద్యార్థిని అభినందించి ప్రోత్సాహాన్ని అందించారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులు కూడా రాంచరణ్‌ను అభినందించారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాల్లో కోత విధించడం సరికాదు

ఉస్మానియా దవాఖానలో కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాల్లో కోత విధించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఎంఎస్ ఉస్మానియా శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం ఉస్మానియా దవాఖాన సూపరింటెండ్ డాక్టర్ రాఖేశ్ సహాయ్‌కు ఆయన ఉస్మానియా కాంట్రాక్టు ఉద్యోగులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ రేణుక, సాధన, స్వరూప, శారద, ఎన్. లక్ష్మి, చంద్రకళ, జమున, పున్నమ్మ, జగదీశ్, భిక్షపతి, అరుణ, ఈశ్వర్, జయ, సైదమ్మ, భారతి పాల్గొన్నారు. *– సుల్తాన్‌బజార్, డిసెంబర్ 3*

టోలిచౌకిలో దివ్యాంగుల సంక్షేమ దినం

టోలిచౌకి హకీంపేట్‌లో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, డీపీఓ లలితాకుమారి, కార్పొరేటర్ నసీరుద్దీన్ తదితరులు

మెహిదీపట్నం, డిసెంబర్ 3 : కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ టోలిచౌకి హకీంపేట్‌లో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల సంక్షేమ దినాన్ని నిర్వహించారు. జీహెచ్ఎంసీ సర్కిల్ -13యూసీడీ డీపీఓ లలితాకుమారి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ముఖ్య అతిథిగా విచ్చేసి దివ్యాంగులను సన్మానించారు. ఈ సందర్భంగా 10 మందికి ట్రైసైకిళ్లను అందజేశారు. నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

శబరిమలైకి అదనపు రైళ్లను నడపాలని విజ్ఞప్తి

ఓల్డ్ మలక్‌పేట్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బత్తుల రాము యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం నిర్వహించే ఉచిత అల్పాహారం, భిక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మంగళవారం రాష్ట్ర మేరు సంఘం ప్రతినిధి పొల్కం శ్రీనివాస్ గురుస్వామి, పొల్కం వినయ్ రాజ్ గదా స్వామిలు భిక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొల్కం శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమలైకి వెళ్లే భక్తులకు రాష్ట్రం తరపున అక్కడ అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. అదే విధంగా అదనపు రైళ్లను నడపాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. *– అబిడ్స్, డిసెంబర్ 3*

10న టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా గేమ్స్

సమావేశంలో మాట్లాడుతున డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 3: ఈనెల 10వ తేదీన టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా 11వ స్పోర్ట్, గేమ్స్ 2024ను నిర్వహిస్తున్నట్లు టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు. మంగళవారం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో వివిధ యూనిట్స్ అధ్యక్ష, కార్యదర్శులతో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10వ తేదీన గగన్‌మహల్ మైదానంలో నిర్వహించతలపెట్టిన స్పోర్ట్, గేమ్స్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభి స్తారని అన్నారు. ఈ స్పోర్ట్ గేమ్‌లో పురుషులకు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, షార్ట్‌పుట్, మహిళలకు క్యారమ్స్, చెస్ రంగోళి, సింగింగ్, టగ్ ఆఫ్ వార్, లెమన్ స్పూన్ తదితర క్రీడలు ఉంటాయని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా శాఖ కార్యదర్శి ఎస్ విక్రమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కోశాధికారి బాల రాజ్, ఉపాధ్యక్షుడు ఉమర్‌ఖాన్, కురాడి శ్రీనివాస్,నరేశ్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఖాలేద్ అహ్మద్, ప్రచార కార్యదర్శి వైదిక్ శస్త్ర,సభ్యులు గీతా సింగ్, శ్రీధర్‌నాయుడు, మాజీ కార్యదర్శి ప్రభాకర్, కేంద్ర సంఘం నాయకులు కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనకై ప్రాణాలు త్యాగం చేసిన శ్రీకాంత్‌చారికి నివాళులర్పించారు.

ఉద్యోగుల పనితీరుతో పదోన్నతులు వస్తాయి

విధి నిర్వాహణలో ఉద్యోగుల పనితీరుతో పదోన్నతులు వాటంతటవే వస్తాయని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు. జిల్లా విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్‌లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పించడంతో మంగళవారం నాంపల్లి గృహ కల్పలోని హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు, జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, యూనిట్ కార్యదర్శి ఎం. భాస్కర్ లు ఆయనను శాలువాతో సన్మానించారు. టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ కోశాధికారి ప్రేమ్, సంయుక్త కార్యదర్శి జయంతిరెడ్డి, ప్రచార కార్యదర్శి ఫెరోజ్ అహ్మద్, కార్యవర్గ సభ్యులు ప్రియాదేవ్ ఠాకూర్, ముజాహిద్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

రవీంద్రభారతి, డిసెంబర్ 3: ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని, మందకృష్ణ మాదిగను మాలలు బెదిరించడం మానుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోకతప్పదని దళిత జన సమితి ప్రకటించింది. వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా మాదిగలు పోరాటాలు చేస్తున్నారని, సుప్రీం కోర్టు వర్గీకరణకు రాజ్యాంగ బద్ధమైన తీర్పు ఇచ్చిందని సమితి నాయకులు తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత జన సమితి అధ్యక్షుడు బొజ్జ యాదగిరి, చంద్రమౌళి, కార్యనిర్వాహక అధ్యక్షుడు బొజ్జ రమేశ్ తదితరులు మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి జాప్యం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ధర్నాలు చేపట్టి వర్గీకరణను అడ్డుకుంటామని బెదరించడం సమంజసం కాదన్నారు. సమితి నాయకులు గంగాధర్, రాకేశ్, చొప్పరి బాలన్న సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై ప్రత్యేక తరగతులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 3 : నాంపల్లి క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్ సౌజన్యంతో ఈ నెల 7, 8న ప్రముఖ వక్త చంద్రశేఖరన్ అలియాస్ చంద్రూచే కొత్త చట్టాలపై వక్తీలకు ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. 7న (శనివారం), 8న (ఆదివారం) నారాయణగూడాలోని సర్దార్ పటేల్ హాల్, కేశవ మెమోరియల్ కాలేజీలో ఈ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఎలపై ఉదయం 10.30 నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 5వ తేదీలోపు నాంపల్లి బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. హాజరైన న్యాయవాదులకు భోజన వసతితోపాటు వెల్‌కం కిట్, హాండ్ బుక్, పెన్‌లను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అధిక సంఖ్యలో న్యాయవాదులు హాజరై నూతన చట్టాలపై అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు.

సుప్రీం తీర్పును అమలు చేయాలి

రవీంద్రభారతి,డిసెంబర్ 3: ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని మాదిగ మేధావుల ఫోరం డిమాండ్ చేసింది. ఆగస్టు 1న భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసుకోవచ్చునని తీర్పు ఇచ్చిందని అన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ కాశీం, అధ్యక్షుడు డా.ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ.. వెంటనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వీరాస్వామి, వశపాక నరసింహ, గుమ్మడి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీఆర్ఈఎస్‌ని ఎన్నికల్లో గెలిపించండి

హైదరాబాద్, డిసెంబర్ 3(నమస్తేతెలంగాణ): ద.మ.రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్సీఆర్ఈఎస్‌ను గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య పిలుపునిచ్చారు. యూనియన్ల గుర్తింపునకు ఈనెల 4నుంచి 6వ తేదీ వరకు బ్యాలెట్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికలు 17 జోనల్ రైల్వేలు, 2 ప్రొడక్షన్స్ యూనిట్లలో నిర్వహిస్తారని తెలిపారు. సుమారు 78 వేల మంది రైల్వే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు.

గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలి

ఈనెల 16నుంచి 18వ తేదీల్లో ఒకేసారి ఆర్ఆర్‌బీ(జేఈ), గ్రూప్-2 పరీక్షలు ఉండటంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టీ నాగరాజు, డీవైఎఫ్ఐ అధ్యక్షుడు కోట రమేశ్, అనగంటి కోటేశ్ అన్నారు. ఒకేరోజు రెండు పరీక్షలతో అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

వాహనాల దొంగల అరెస్ట్

అబిడ్స్, డిసెంబర్ 3 : ద్విచక్ర వాహనాలను దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న ఇద్దరిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోగా మరో యువకుడు పరారీలో ఉన్నాడు. ఇన్‌స్పెక్టర్ మహేశ్‌గౌడ్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి.మహేందర్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌లో కేసు పూర్వాపరాలను వెల్లడించారు. మంగళ్‌హాట్ మగ్రా ఆంధ్రా కాలనీలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని తస్కరించారు. దీంతో రోహన్‌కుమార్ మంగళ్‌